కాసిపేట : గనిపై అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

బెల్లంపల్లి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కౌన్సిలర్లు

అంబేద్కర్ సేవలు మరవలేనివి

- ఘనంగా అంబేద్కర్ వర్ధంతి
- విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు

చెన్నూర్: అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, నాయకులు

చెన్నూర్, డిసెంబర్ 6: అంబేద్కర్ సేవలు మరవలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, పలువురు ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, పలువురు ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, పలు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజోద్దిన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జోడు శంకర్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, అంబేద్కర్ సంఘం నాయకుడు తగరం వెంకటి, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, ఆరిఫ్, పెండ్యాల లక్ష్మన్, మానికరౌతు శంకర్, నెన్నల భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

● భీమారం మండలంలో..

భీమారం, డిసెంబర్ 6 : అంబేద్కర్ సేవలు మరవలేనివని, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, దళిత నాయకులు కలగూర రాజ్ కుమార్, పోడెటి రవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జలంపల్లి తిరుపతి, గుడిమల్ల నరహరి, కలగూర రమేశ్, ఆకుదారి రాజన్న, దాసరి మణిదీపక్, కాంగ్రెస్ నాయకులు వెల్పుల శ్రీనివాస్, బానోత్ అమర్ సింగ్ నాయక్, కట్కూరి ప్రకాశ్ రెడ్డి, ఎంమ్మార్పీఎస్ నాయకులు గాలిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● తాండూర్ మండలంలో..

తాండూర్, డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఐబీలో అంబేద్కర్ చిత్రపటానికి జడ్పీటీసీ సాలిగామ బానయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సం ఘం మండలాధ్యక్షుడు జాడి పోశం, నాయకులు ఎస్ మహేందర్‌రావు, రామగోని మహిధర్‌గౌడ్, దాగాం రాజా రాం, పీక రవి, జైన సాంబయ్య, కేశెట్టి విజయ్ కుమార్, పలు పార్టీల నాయకులు, సంఘం నాయకులు ఉన్నారు.

● కన్నెపల్లి మండలంలో..

కన్నెపల్లి, డిసెంబర్ 6 : మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం సిద్దార్థ యువజన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. యువత అంబేద్కర్ బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోమాస డాగయ్య, సోమశేఖర్, బట్టు శ్రీనివాస్, సాయి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

● కోటపల్లి మండలంలో..

కోటపల్లి, డిసెంబర్ 6 : మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కోటపల్లి మోడల్ స్కూల్‌లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వారణాసి సురేందర్, బోరంపల్లి గ్రామంలో సర్పంచ్ బైరి రాజాగౌడ్, నాయకులు దుర్గం కృష్ణదాస్, ప్రదీప్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జాడి సారయ్య, దుర్గం కుబేర్, గోమాస రాజసమ్ములు పాల్గొన్నారు.

● కాసిపేట మండలంలో..

కాసిపేట, డిసెంబర్ 6 : మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె మల్లయ్య, బన్న లక్ష్మణ్‌దాస్, జాడి పోశం, దాగం మల్లేశ్, లంక లక్ష్మణ్, వాస్‌దేవ్, గోలేటి స్వామి, రాంచందర్, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మీ, చంద్రమోళి, అగ్గ సత్తయ్య, మైదం రమేశ్, సుధాకర్, కరీం తదితరులు పాల్గొన్నారు. అలాగే మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం పంచశీల పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, ఎస్‌వో సునీల్ కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ గౌస్ మిర్జా, కనుకల తిరుపతి, వొడ్నాల రాజన్న, దాగం మల్లేశ్, బన్న లక్ష్మణ్‌దాస్, ఫిట్ కార్యదర్శి కృష్ణ, బైరి శంకర్, మీను గు లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, మైఖల్ పాల్గొన్నారు.

● రొట్టెపల్లిలో..

కాసిపేట, డిసెంబర్ 6 : కాసిపేట మండలంలోని రొట్టెపల్లి గ్రామ పంచాయతీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, కార్యదర్శి చిక్రం రాందాస్, పెంద్రం తిరుపతి, ఆత్రం నగేశ్, సూరు, గ్రామ పటేల్స్ చిక్రం భీం, కోవ గణపతి, రామకృష్ణ, టేకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● బెల్లంపల్లి మండలంలో..

బెల్లంపల్లి, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం బెల్లంపల్లిలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని 24వ వార్డు అంబేద్కర్ రడగంబాల బస్తీలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు దామెర శ్రీనివాస్, షేక్ అఫ్సర్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్యాల మధు, దళిత సంఘం నాయకులు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో కాంటా చౌరస్తా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల యాదగిరి, సబ్బాని రాజనర్సు పాల్గొన్నారు.

● చెన్నూర్ రూరల్ మండలంలో..

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 6: చెన్నూర్ మండల కేంద్రంతోపాటు,మండలంలోని పొక్కూర్, నాగాపూర్, ఓత్కులపల్లి, కిష్టంపేట గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పొక్కూర్ సర్పంచ్ నరేందర్, కిష్టంపేట సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్, ఉప సర్పంచ్ గద్దె శ్రీలత మధూకర్‌రెడ్డి, నాయకులు అయిత సురేశ్ రెడ్డి, అన్నల తిరుపతి, మాడ మాధవరెడ్డి, పాల్గొన్నారు.

● జైపూర్ మండలంలో..

జైపూర్, డిసెంబర్ 6: మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామరావుపేటలోఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో సత్యనారాయణ,ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

భీమారంలో అంబేద్కర్ విగ్రహానికిపూలమాల వేస్తున్న దళిత, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

కోటపల్లి మోడల్ స్కూల్‌లో ..

అభివృద్ధి పనులపై సమీక్ష

తాండూర్, డిసెంబర్ 6 : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రతి గ్రామపంచాయతీలో వచ్చే సంవత్సరానికి నర్సరీ ఏర్పాటుకు నర్సరీ బ్యాగ్‌లను నింపి విత్తనాలు నాటాలని ఆదేశించారు. ఉపాధిహామీ పథకంలో ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి కూలీల సంఖ్య 100కి తగ్గకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు సరిపడా పనులను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కోర్స్ డైరెక్టర్ (సీఎల్ఆర్సీ) సదానందం, ఏపీవో నందకుమార్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చెన్నూర్, డిసెంబర్ 6: హైదరాబాద్‌లోని బేగంపేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాలల సైన్స్ పోటీల్లో చెన్నూర్ పట్టణంలోని రైజింగ్ సన్ ఇంగ్లిషు మీడియం పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు బజ్జూరి హాసిని, ఏంజిల ఎలిజబెత్‌లు ఆరోగ్యం, సంక్షేమం, పర్యావరణం అనే అంశంలో భాగంగా ట్రాష్‌నెట్స్ అనే అంశంతో ఈ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచారు. వారిని మండల విద్యాధికారి కొమ్మెర రాధాకృష్ణమూర్తి, సీఆర్పీ పుప్పాల ప్రవీణ్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఖాజా ఖంరోద్దీన్, గైడ్ టీచర్ అడప రఘుకుమార్, ప్రధానోపాధ్యాయుడు రవికిరణ్ అభినందించారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

తాండూర్, డిసెంబర్ 6 : విద్యార్థుల పూర్తి వివరాలు యూడైస్ ప్లేస్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం మండలంలోని తంగల్లపల్లి జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి యూడైస్ ప్లేస్‌పై అవగాహన కార్యక్రమం ఎంఈవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలల యొక్క విద్యార్థుల వివరాలు, పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మల్లేశం, కాంప్లెక్స్ హెచ్ఎంలు డి శ్రీనివాస్, జయప్రకాశ్, ప్రేమలత, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ వేణుగోపాల్ రావు, సీసీవో ప్రశాంత్, సీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలకు సత్వర పరిష్కారం

తాండూర్, డిసెంబర్ 6 : వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్నామని విద్యుత్తు వినియోగదారుల ఫోరం చైర్మన్ కే ఈశ్వరయ్య అన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో బుధవారం బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల కోసం సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సీజీఆర్ఎఫ్ అధికారులు ఎస్ రామకృష్ణ, ఎల్ కిషన్, యం రాజ గౌడ్, బెల్లంపల్లి డీఈ రాజన్న, ఏడీ ఈ శ్రీనివాస్, తాండూర్ ఏఈ బి ప్రభాకర్, బెల్లంపలి, కాసిపేట మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

తాండూర్, డిసెంబర్ 6 : విద్యా భారతి హైస్కూల్ తాండూర్‌కు చెందిన సీహెచ్ నిహాల్ హ్యాండ్ బాల్‌లో ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు విద్యాభారతి హైస్కూల్ కరస్పాండెంట్ సురభి శరత్‌కుమార్ తెలిపారు. మొదట మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఎంపికైన సందర్భంగా నిహాల్‌ను పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సహాయ సరోజిని, పీఈటీలు పాల్గొన్నారు. ఈనెల 8 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో నిహాల్ పాల్గొనున్నట్లు తెలిపారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 6: రైతులు దళారులను నమ్మి మోసపోకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి కవిత అన్నారు. మండలంలోని సుబ్బరాంపల్లి గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజశేఖర్, సాగర్, నాయకులు తుపాకుల సంతోష్, కేంద్రం నిర్వాహకులు సాయిని రమేశ్, బల్నె రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

● చెన్నూర్‌లో పత్తి కొనుగోలు ప్రారంభం

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 6: చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామపంచాయతీలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్ ప్రారంభించారు. రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సర్పంచ్ రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్ నాయక్, ఎంపీటీసీ సగావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.